విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల ఆదివారం 29 డిసెంబర్ 2024 పేజీలు : 5 వెల : 2.00

## రెండో దశ మెట్రోకు ఖర్చు తక్కువే..

## చెన్నై, బెంగళూరుతో పోలిస్తే అతి తక్కువ వ్యయం




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2 తక్కువ ఖర్చుతోనే నిర్మాణం కానుంది. బెంగళూరు, చెన్నై, ముంబై సిటీల్లో కిలోమీటర్ నిర్మాణానికి రూ. 373 కోట్ల నుంచి 1492 కోట్ల వరకూ ఖర్చవుతుండగా, హైదరాబాద్ మెట్రోసెకండ్ ఫేజ్ మాత్రం కిలోమీటర్ కు రూ. 318 కోట్లు మాత్రమే ఖర్చవుతోంది. పబ్లిక్ ట్రాన్స్ పోర్టులో మెట్రో అవసరాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం సెకండ్ ఫేజ్ ను విస్తరించాలని నిర్ణయించి, ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నది.ప్రస్తుతం ఫేజ్-2లోని ఐదు కారిడార్లకు సంబంధించి డీపీఆర్?లను రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపి, కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపించింది. అయితే, డీపీఆర్?ల ఆమోదంతో సంబంధం లేకుండా ఓల్డ్ సీటీ మెట్రోపనులు శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే జనవరి నాటికి భూసేకరణ పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభించేలా మెట్రో అధికారులు కసరత్తు చేస్తున్నారు.పీపీపీ విధానంలో నిర్మించిన మెట్రో ఫేజ్-1తో పోలిస్తే మెట్రో ఫేజ్- 2 నిర్మాణ ఖర్చు కూడా చాలా తక్కువ. ఫేజ్-1 లో 69 కిలోమీటర్ల దూరాన్ని 57 మెట్రో స్టేషన్లతో నిర్మించారు. దీనికి గాను రూ. 22,148 కోట్లు ఖర్చు పెట్టారు. ఇదంతా కూడా ఎలివేటెడ్?కారిడార్ నిర్మాణమే. కిలోమీటర్ నిర్మాణానికి రూ. 388 కోట్లు ఖర్చు చేశారు. రెండో ఫేజ్?లో 76.4 కిలోమీటర్ల దూరాన్ని 54 మెట్రో స్టేషన్లతో రూ. 24,267 కోట్ల నిర్మాణ వ్యయంతో నిర్మించనున్నారు. కిలోమీటర్‌కు రూ. 318 కోట్లు మాత్రమే ఖర్చు కానుంది. పీపీపీ పద్ధతిలో నిర్మించిన ఫేజ్-1 ప్రాజెక్టు కోసం ఇండియన్?బ్యాంకుల నుంచి పది శాతం వడ్డీకి రుణాలు తెచ్చారు.దీంతో మెట్రోపై ఆర్థిక భారం పడింది. ఫేజ్-2 కోసం కేంద్ర ప్రభుత్వం 18 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం, పీపీపీ పద్ధతి ద్వారా 4 శాతం నిధులు సేకరించన్నారు. మరో 48 శాతాన్ని ఇంటర్నేషనల్ బ్యాంకుల నుంచి 2 శాతం వడ్డీకి కేంద్ర ప్రభుత్వ సావరిన్ గ్యారెంటీతో తీసుకురానున్నారు. ఫేజ్-1లో మియాపూర్, నాగోల్‌లో మెట్రో డిపోలను నిర్మించగా, ఆ డిపోలనే వినియోగించాలని మెట్రో అధికారులు యోచిస్తున్నారు. విస్తరణ నేపథ్యంలో మరో రెండు డిపోలను ప్రభుత్వ భూముల్లోనే ఏర్పాటు చేసి, ఆర్థిక భారాన్ని తగ్గించుకునేలా కసరత్తు చేస్తున్నారు.

## ప్రైవేట్ బడుల్లో ఫీజుల నియంత్రణకు సర్కార్ చర్యలు




రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో ఇష్టానుసారంగా వసూలు చేస్తున్న ఫీజుల నియంత్రణకు సర్కార్ చర్యలు ప్రారంభించింది. త్వరలోనే ఫీ రెగ్యులేషన్ కమిషన్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నది. ఇందుకోసం ఫీజుల నియంత్రణ చట్టాన్ని కూడా తీసుకురావాలని నిర్ణయించింది. ఈ బాధ్యతలను విద్యాకమిషన్?కు అప్పగించింది. దీంతో కమిషన్ ఇప్పటికే రంగంలోకి దిగి, అందరి అభిప్రాయాలను సేకరిస్తున్నది. స్కూల్ మేనేజ్మెంట్లు, పేరెంట్స్, స్టూడెంట్ యూనియన్ల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నది.రాష్ట్రంలో 11,454 ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు ఉండగా.. వాటిల్లో 34.83 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అయితే ప్రైవేట్ బడుల్లో ఫీజుల నియంత్రణ లేకపోవడంతో ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు. బడ్జెట్, కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూల్స్?గా పేర్కొంటూ అందినకాడికి దండుకుంటున్నారు. ప్రస్తుతం ప్రైవేట్ బడుల్లో ఏడాదికి రూ. 20 వేల నుంచి ఏకంగా రూ. 5 లక్షల వరకు ఫీజులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఫీజులను నిర్ణయించినట్టుగానే ప్రైవేట్ బడుల్లోనూ ఫీజులు నిర్ణయించాలని పేరెంట్స్, స్టూడెంట్ యూనియన్ల ప్రతినిధులు ఎన్నో ఏండ్లుగా ఆందోళన చేస్తున్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫీజుల నియంత్రణ కోసం ప్రొఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదిక ఇచ్చినా దాన్ని అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు.గతంలో విద్యాశాఖ ఇచ్చిన జీవో 1తో పాటు, ఇతర అంశాల అమలుపై ఆరా తీసింది. వివిధ స్కూళ్లకు సంబంధించి పేరెంట్స్, స్టూడెంట్ యూనియన్ల ప్రతినిధుల అభిప్రాయాలను కూడా సేకరించింది. ఈ రిపోర్టును వచ్చే నెలలో ప్రభుత్వానికి అందజేయనుంది.ఒకవేళ అది సాధ్యం కాకపోతే, ఆ తర్వాత జరిగే సమావేశాల్లో బిల్లు పెట్టాలని భావిస్తున్నది. అయితే విద్యా కమిషన్ నుంచి ఫైనల్ రిపోర్టు అందిన తర్వాత ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ ఇచ్చిన రిపోర్టులోని కొన్ని మంచి అంశాలనూ పరిగణనలోకి తీసుకోనున్నారు. ఫీజుల నియంత్రణకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో కమిటీలు వేయనున్నారు.త్వరలో నివేదిక ఇస్తం.ప్రైవేట్ బడుల్లో ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే ప్రైవేట్ మేనేజ్మెంట్లతో, పేరెంట్స్ తో మాట్లాడి అభిప్రాయాలు సేకరించాం. మరింత సమాచారం సేకరించి సర్కార్ కు నివేదిక అందిస్తాం. ప్రభుత్వం ఫీ రెగ్యులేషన్ కమిషన్ ఏర్పాటు చేసి చట్టం తీసుకురానున్నది. వచ్చే ఏడాది నుంచే దీన్ని అమల్లోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## తెలంగాణ ఆర్టీసీ గుడ్ న్యూస్ సంక్రాంతికి స్పెషల్ సర్వీసులు




తెలంగాణ ఆర్టీసీ గుడ్ న్యూస్ తెలిపింది. సంక్రాంతి పండుగకు సొంతూరుకు వెళ్లేందుకు స్పెషల్ బస్ సర్వీసులు నడపనుంది. హైదరాబాద్ నుంచి సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లేందుకు రడీ అవుతున్నారు.ఇప్పటికే ట్రైన్ టిక్కెట్లు అన్నీ అయిపోయాయి. ఏది ఎలాగున్నా... చాలచామంది సంక్రాంతి పండుగను ఓన్ విలేజ్ లో సంబరాలు చేసుకుంటారు. హైదరాబాద్‌లో ఉండే ఏపీ ప్రజలు ముందే టికెట్లు రిజర్వేషన్ చేసుకుంటున్నారు. సీట్లు దొరకవనే ఉద్దేశంతో ముందే జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీంతో రిజర్వేషన్‌కు రద్దీ పెరిగిందని టీజీఎస్ ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. పండుగ కోసం హైదరాబాద్ నుంచి ఏపీలోని పలు నగరాలకు ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్టు తెలిపారు. సిటీ నుంచి విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, విశాఖపట్నం, నెల్లూరు వంటి రూట్లలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 3 వేలకు పైగా అదనపు బస్సులు నడపాలని ఆర్టీసీ భావిస్తున్నట్టు సమాచారం. పీలోని పలు నగరాలకు రైళ్లు అందుబాటులో ఉండడంతో దాదాపు సగం మంది రైళ్లల్లో వెళ్తారని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. పైగా ఏపీలోని సొంతూళ్లకు రైలు సౌకర్యం ఉన్న ప్రాంతాలకు జనం రైళ్లలో వెళ్లడం ప్రతీ ఏడాది కనిపించే ట్రెండే. అయినప్పటికీ గతేడాది రద్దీని దృష్టిలో ఉంచుకుని అందుకు అనుగుణంగా టీజీఎస్ ఆర్టీసీ స్పెషల్ సర్వీసులు నడిపేందుకు నిర్ణయం తీసుకుంది.ఈ ప్రత్యేక బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం యథావిధిగా కొనసాగుతుంది. అయితే, ఎప్పట్లానే అది పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రోఎక్స్‌ప్రెస్ బస్సులకే పరిమితం. అయితే, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు వరకు మాత్రమే జీరో టికెట్ వర్తిస్తుంది. ఆ తర్వాత మాత్రం టికెట్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. జనవరి తొలి వారం నుంచి 17వ తేదీ వరకు పది రోజులపాటు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి.

## తల్లిదండ్రులకు హెచ్చరిక


## మైనర్లకు బైక్ ఇస్తే జైలుకే



పిల్లలు ఏడుస్తున్నారనో, అడిగింది ఇవ్వలేదని మారాం చేస్తున్నారనో.. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులను బాధ్యులను చేసి, జైలుకు పంపిస్తామని ఎక్స్ వేదికగా పోలీసుశాఖ పోస్టు చేసింది.'పిల్లల సరదా కోసం మైనర్లకు వాహనాలు ఇస్తున్నారా..? మీరు చేసే పని మీతోపాటు ఇతరులను కూడా ఇబ్బందుల్లోకి నెడుతుంది. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే.. ఆ తల్లిదండ్రులదే బాధ్యత. వారు కూడా జైలుకు వెళ్లక తప్పదు' అంటూ తెలంగాణ పోలీసు శాఖ తల్లిదండ్రులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చింది.

## జనవరి 1 నుంచి ధరణి పోర్టల్

## స్థానంలో భూభారతి పోర్టల్




తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం 2024 జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది.ధరణి పోర్టల్ బాధ్యతలు చూస్తున్న టెర్రాసిస్ గడువు డిసెంబర్ 31 వ తేదీతో ముగిసిపోనుండగా ధరణి పోర్టల్ కు కాలం చెల్లిపోనుంది. దీంతో భూభారతి పోర్టల్ ను నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ పూర్తి స్థాయిలో నిర్వహించనుంది. ధరణి పోర్టల్ పూర్తి వివరాలను ఎన్ ఐకి కి టెర్రాసిస్ బదిలీ చేయనుంది. ఈ తతంగం పూర్తి కాగానే భూ రికార్డులపై ఫోరెన్సిక్ ఆడిటింగ్ నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. తద్వారా ధరణి ఆసరాతో కొల్లగొట్టిన భూముల లెక్కలు తేల్చాలని ప్రభుత్వం భావిస్తుంది. ధరణి భూ కుంభకోణాల్లో ప్రభుత్వ పెద్దల పాత్రతోపాటు రెవెన్యూ కీలక అధికారుల పాత్రను గుర్తించనున్నారు. దీంతో రెవెన్యూ శాఖ అధికారుల్లో గుబులు మొదలైంది. ధరణి ముసుగులో సుమారు 2 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల పరం అయ్యినట్టుగా..ఒక్క హైదరాబాద్ పరిధిలో సుమారు 15వేల ఎకరాలను మాయం చేసినట్లుగా ప్రభుత్వ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఫోరెన్సిక్ ఆడిట్‌లో ధరణి లావాదేవీలు ట్రాన్సాక్షన్ హిస్టరీ ద్వారా కీలక విషయాలు వెల్లడి కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత విచారణ కమిటీ వేసి దోషులను తేల్చే ప్రక్రియను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

## విద్యనే మాకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. డిసెంబర్ 28. (మన వార్త ప్రతినిధి) :**
విద్యనే మాకు మొదటి ప్రాధాన్యత అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ను జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల లో ఉన్న సమస్యలను కళాశాలల ప్రిన్సిపాల్స్ ను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పిజి కళాశాల కోసం ఐదు తరగతి గదులను ఏర్పాటు కోసం డైనింగ్, వాష్ రూమ్స్ , ఆర్ఓ ప్లాంట్ కోసం నివేదికలు తయారు చేయాలని ప్రిన్సిపాల్స్ కు ఆదేశాలు జారీచేశారు. విద్యార్థులు కూర్చోవడానికి వీలుగా విద్యార్థులకు బెంచెస్ అందిస్తానని హామీ ఇచ్చారు. బాలికల జూనియర్ కళాశాలలో పాత భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో కళాశాల భవనం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కళాశాల లో వాష్ రూమ్ నుంచి ఔట్ లెట్ లేదని, ఎమ్మెల్యే దృష్టికి రావడం తో వెంటనే సమస్య పరిష్కారించాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ కు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, బుద్దారం సుధాకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, పద్మ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులకు సువర్ణ అవకాశం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**–జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి...**

**మహబూబ్ నగర్. డిసెంబర్ 28. (మన వార్త ప్రతినిధి) :**
గ్రామీణ క్రీడాకారులకు సియం కప్ ఓ సువర్ణ అవకాశం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియంలో జరుగుతున్న సియం కప్ రెండో రోజు కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తో కలిసి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సియం కప్ 2024 కు మహబూబ్ నగర్ వేదిక కావడం సంతోషంగా ఉందని, 33 జిల్లాలకు చెందిన బాలికలు మరియు బాలుర జుట్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి బడ్జెట్ పెంచడం, మినీ స్టేడియాలను నిర్మాణం చేపట్టుచున్నట్లు ఆయన తెలిపారు. స్పోర్ట్స్ యునివర్సిటీ ఏర్పాటు చేసి ప్రతి జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ అథారిటీ లను అనుసంధానం చేసి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికితీసి ఒలింపిక్ క్రీడలలో మన రాష్ట్ర ప్రాతినిధ్యం వహించే విధంగా మేము అడుగులు వేస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డివైఎస్ఓ శ్రీనివాస్, కురుమూర్తి, బుద్దారం సుధాకర్ రెడ్డి, ఏర్పుల నాగరాజు, రమేష్ ముకుందం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన డా. వెన్న ఈశ్వరప్ప



**గండీడ్. డిసెంబర్ 28. (మన వార్త ప్రతినిధి ) :**
గండీడ్ మండలం, సాలార్ నగర్ గ్రామానికి చెందిన హరిజన ఎల్లప్ప అకాల మరణం చెందిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు శనివారం 5000/–రూ..ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు గడ్డమీది మల్కయ్య, బద్రీశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి నరహరి రెడ్డి, శక్తి కేంద్రం ఇన్చార్జులు జ్ఞానేశ్వర్, మరియు గ్రామ బూత్ అధ్యక్షుడు, బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభ విజయవంతం చేయాలి మహాదేవ్ స్వామి



**గజ్వేల్ డిసెంబర్ 28(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభ విజయవంతం చేయాలని కామారెడ్డి గురుమెట్ మహాదేవ్ స్వామి అన్నారు శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో సనాతన హిందూ ధర్మజాగృతి మహాసభ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మహాదేవ్ స్వామి, హైందవ సోదరులు మాట్లాడుతూ నా దేశం, నా ధర్మం సనాతన బోర్డు మా లక్ష్యం అని సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభ వచ్చే నెల జనవరి 19వ తారీకు ఆదివారం గజ్వేల్ లోని ఎస్ కన్వెన్షన్ హాల్లో సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హిందువులు తరలి రావాలని, మన ఐకమత్యమే మనకు శ్రీరామరక్ష అని, ఒకరికి ఒకరం రక్షగా ఉంటూనే దేశాన్ని ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, అన్నారు ఈ కార్యక్రమంలో పురోహితులు, పీఠాధిపతులు,హైందవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం



**గజ్వేల్ డిసెంబర్ 28(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ పట్టణంలో శనివారం ఆర్యవైశ్య నాయకుడు చందా రమేష్ అన్నపూర్ణ దంపతుల కుమారుడు చంద్ర సందీప్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు మహా అన్నప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని స్వామి మాలధారణ వేస్తే శ్రేష్టమని అయ్యప్పను పూజిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయి అయ్యప్ప స్వామి మహా పడిపూజ వైభవంగా నిర్వహించిన సందీప్ స్వామి కుటుంబ సభ్యులకు ఆ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు నిండుగా ఉంటాయని అన్నారు.

## రాజన్నను దర్శించుకున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జెనరల్ మేనేజర్ రాజేష్ కుమార్



**వేములవాడ, డిసెంబర్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జెనరల్ మేనేజర్ రాజేష్ కుమార్,అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వాదం ఇచ్చారు. ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు వారి వెంట శ్రీకాంత్ చారి, ఎన్. రాజేందర్ ఆలయ మరియు బ్యాంకు సిబ్బంది ఉన్నారు.

# శ్రమకు తగ్గ వేంతనం ఇవ్వాలి....



**–కనీస వేతనం 26 వేలు చెల్లించాలి...**
**– మచ్చా వెంకటేశ్వర్లు...**
**– సిపిఎం జిల్లా కార్యదర్శి...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 28 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్)**
స్థానిక లక్ష్మీదేవి పల్లి మండలంలో గత రెండు రోజులుగా గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె చేస్తున్న శిబిరాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు సందర్శించి, గ్రామ పంచాయితీ కార్మికుల కు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెట్టి చాకిరి చేస్తూ.. తమ శ్రమను ధారాపోస్తూ... గ్రామాన్ని, గ్రామ ప్రజల్ని,కాపాడుతున్న పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచకుండ కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. కార్మికులకు గుదిబండగా మారిన మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని, కార్మికులకు అండగా ఉంటామని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 12,790 గ్రామపంచాయతీలో సుమారు 60 వేల మంది పైచిలుకు గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్ యార్డ్స్ ,హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డ్రైవర్లుగా, ఆఫీసు నిర్వహణ తదితర కేటగిరిలో పనిచేస్తున్న వారందరినీ పర్మినెంట్ చేయాలని వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని మధు డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వేతనాలు పెంచుతామని జీవో నెంబర్ 51 ని సవరించి సమస్యలు పరిష్కరిస్తామని ప్రగల్బాలు పలికిన గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దిగే వరకు పోరాటం చేసిన చరిత్ర కాంట్రాక్టు కార్మికులకు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా అసెంబ్లీలో చర్చించాలన్నారు. వారు చేస్తున్న పని ఆధారంగా పర్మనెంట్ చేసి వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి బకాయిలు పడ్డ వేతనాలని చెల్లించాలని అన్నారు. అనారోగ్యానికి గురైన కార్మికులకు ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబానికి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు నేడు రేపు జరుగుతున్న గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనియన్లు జాయింట్ యాక్షన్ గా ఏర్పడి పోరాటం కొనసాగిస్తున్నాయని కార్మికుల పక్షాన యూనియన్లు అన్నీ కలిసి పోరాటానికి సిద్ధమవుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న, కమిటీ సభ్యులు భూక్య రమేష్, జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, గ్రామపంచాయతీ కార్మికులు తేజావత్ వెంకన్న, రాంబాబు, ఏసోబు, ప్రదీప్, సుబ్బారావు, ఆదిలక్ష్మి, లాల్ సింగ్ ,నరేష్, మోహన్, బొల్లెం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా బద్దం ఎల్లారెడ్డి వర్ధంతి వేడుకలు



**వేములవాడ, డిసెంబర్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ బ్రిడ్జి ప్రక్కన గల అమరవీరుల స్థూపం వద్ద నియోజకవర్గ సిపిఐ పార్టీ ఇంచార్జి కడారి రాములు ఆధ్వర్యంలో కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి 45 వ వర్ధ%శీ%తి నిర్వహించారు. ఈ సందర్బంగా కడారి రాములు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇందుర్తి, హుస్నాబాద్ శాసనసభ్యులుగా కరీంనగర్ ఎంపీగా, రాజ్యసభ సభ్యుడిగా బద్దం ఎల్లారెడ్డి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఆహ్వానించి పేద ప్రజలకు, రైతులకు వేల ఎకరాల భూములు పంచిన ఘన చరిత్ర కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేములవాడ సిపిఐ పట్టణ కార్యదర్శి గాజుల పోశెట్టి, ఎల్ల. దేవరాజు, శ్రీరాముల నర్సయ్య, కోరేపు క్రాంతి, ఎడవెల్లి శ్రీను, పెంట మల్లయ్య, నాగిని శ్రీను తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్ నిర్వహించబడును



**మహబూబ్ నగర్. డిసెంబర్ 28. (మన వార్త ప్రతినిధి):** 2025 జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించబడుతున్న ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని, శనివారం జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యురాలు ఇందిరా దేవి హాజరయ్యారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ద్వారా తప్పిపోయిన పిల్లలను గుర్తించడం, బాల కార్మికులుగా పని చేస్తున్న చిన్నారుల సమస్యలను పరిష్కరించడం, అక్రమ రవాణాకు గురైన చిన్నారులను రక్షించడం, వారికి పునరావాసం కల్పించి, చట్టపరమైన హక్కులు మరియు రక్షణ అందించడం జరుగుతుంది. ఈ సంధర్భంగా ఇందిరా దేవి మాట్లాడుతూ పిల్లల హక్కులను కాపాడేందుకు పోలీసు విభాగం మరియు ఇతర విభాగాలు కలిసి బృందాలుగా ఏర్పడి రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, మరియు ఇతర ప్రదేశాలను సందర్శించి బాల కార్మికులుగా పని చేస్తున్న పిల్లలను గుర్తించేందుకు చర్యలు చేపడరని తెలిపారు. గల్లంతైన మరియు బాల కార్మికులుగా బాధపడుతున్న పిల్లలను రక్షించడం సమాజ పునాదులను బలోపేతం చేయడంలో కీలకమైన చర్య అని, “పిల్లల భవిష్యత్తును రక్షించడం ద్వారా సమాజంలో ఒక శక్తివంతమైన మార్పును తీసుకురావచ్చు” అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం పిల్లల హక్కులను కాపాడుతూ, వారి భవిష్యత్తు మెరుగ్గా తీర్చిదిద్దే దిశగా ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. చైల్డ్ లైన్ 1098, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో పిల్లలకు తక్షణ సాయం అందించబడుతుంది. పిల్లల పేర్లు, సమాచారం, కుటుంబ కట్టుబాట్ల గురించి పూర్తి వివరాలు సేకరించి వారిని వారి కుటుంబాలకు తిరిగి చేర్చేందుకు చర్యలు తీసుకుంటారు. కార్యక్రమములో అదనపు ఎస్పీ రాములు,సి డబ్ల్యూ సి చైర్మెన్ నయీముద్దీన్,జె జె బి చైర్పర్సన్ గ్రేస్ మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు




## గజ్వేల్ రోడ్లపై సతమతమవుతున్న ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని డిమాండ్



**–సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి...**

**గజ్వేల్ డిసెంబర్ 28(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ పట్టణ కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు ఇతర అవసరాల కోసం గజ్వేల్ కి వచ్చే ప్రజలు రోడ్లపై ట్రాఫిక్ కష్టాలతో సతమతమవుతున్నారు వెంటనే బస్టాండ్ నిర్మాణాన్ని పూర్తిచేసి ట్రాఫిక్ కష్టాలను తొలగించడంలో అధికారులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేసినారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదునాతన బస్టాండ్ నిర్మిస్తున్నామని చెప్పి అభివృద్ధి పేరుతో గజ్వేల్ పట్టణంలోని నడిబొడ్డులో పట్టణ ప్రజలకు, సమీప గ్రామాల ప్రయాణికులకు అందుబాటులో ఉన్న బస్టాండ్ ను నిర్లక్ష్యంగా కూల్చివేసి ప్రయాణికులను రోడ్డుపాలు చేసింది. గత ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ప్రయాణికులకు, ప్రజలకు కష్టాలు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం గజ్వేల్ అభివృద్ధి చెందుతున్న సందర్భంలో జనాభా పెరిగి పాత బస్టాండ్ ఆవరణలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండుకు బస్సులు వచ్చి రిటర్న్ పోయే సందర్భంలో ట్రాఫిక్ కష్టాలు అధికమై ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. వెంటనే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నూతన బస్ స్టేషన్ నిర్మాణాన్ని చేయాలి, పట్టణానికి దూరంగా నిర్మించిన నూతన ఎక్స్ప్రెస్ బస్ స్టేషన్ ను ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగంలో ఉంచడం ద్వారా ప్రజాధనం వృధా కాకుండా చూడవచ్చు. ఈ విధంగానైనా గత ప్రభుత్వం ముందు చూపు లేకుండా చేసిన నిర్మాణాన్ని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం వినియోగంలోకి తెచ్చే అవకాశం ఉన్నదని అన్నారు బస్టాండు నిర్మాణంపై ప్రయాణికులు, ప్రజలు రోడ్లపై ఎదుర్కొంటున్న సమస్యలను మీడియా బృందం వెలుగులోకి తీసుకు వచ్చిన అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం విచారకరమని అన్నారు ఇప్పటికైనా వెంటనే సమస్యల పరిష్కారానికి చొరవ చూపి పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం



**గజ్వేల్ డిసెంబర్ 28(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ పట్టణంలో శనివారం ఆర్యవైశ్య నాయకుడు చందా రమేష్ అన్నపూర్ణ దంపతుల కుమారుడు చంద్ర సందీప్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు మహా అన్నప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని స్వామి మాలధారణ వేస్తే శ్రేష్టమని అయ్యప్పను పూజిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయి అయ్యప్ప స్వామి మహా పడిపూజ వైభవంగా నిర్వహించిన సందీప్ స్వామి కుటుంబ సభ్యులకు ఆ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు నిండుగా ఉంటాయని అన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తులకు బియ్యం బట్టలు దుప్పట్లు పంపిణీ




**హనుమకొండ జిల్లా డిసెంబర్ 28(మన వార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** హనుమకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ మునిపాలిటీ పదోవ డివిజన్ లో గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో హన్మకొండలోని ఆనంద నగర్ కాలనీలో 60 కుటుంబాలకు మరియు దీనకర్ణ లెప్రసీ కాలనీలలో కరుణాపురం గ్రామం ధర్మసాగర్ మండలం మొత్తం 170 కుటుంబాలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ సమస్త సిబ్బంది రమేష్ పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్పస్వామి మహా పడిపూజ



**మహమ్మదాబాద్. డిసెంబర్ 28 (మన వార్త ప్రతినిధి )** మహమ్మదాబాద్ మండలం సమీపంలోని కాంతిమల శిఖరం పై ఆదివారం అయ్యప్ప స్వామి నారికేల మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గురుస్వాములు బాలరాజ్, గోపాల్, చెన్నయ్య తెలిపారు. ఉదయం మహమ్మదాబాద్ శివాలయం నుండి అయ్యప్ప స్వామి శోభాయాత్ర, తదనంతరం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో భాగంగా అష్టాదశ కలశ పూజ, అభిషేకం, ఏకశిలా పదునెట్టంబడి పై దీపారాధన, అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## 6వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డ డిప్యూటీ తహసిల్దార్



**శంకరపట్నం:డిసెంబర్ 28(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** నాలా కన్వర్షన్ కోసం రూ.10వేలు డిమాండ్ చేసిన డిప్యూటీ తహసిల్దార్ రూ.6వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ఎరడపల్లి గ్రామానికి చెందిన కలకుంట్ల నవీన్ రావు అనే రైతుకు చెందిన 2 గుంటల వ్యవసాయ భూమిని నాలా కన్వర్షన్ చేయాలని అనుమతులు కోరుతూ పది రోజుల క్రితం డిప్యూటీ తహసిల్దార్ కు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో డిప్యూటీ తహసిల్దార్ ఇంద్రాల మల్లేశం రూ.10 వేలు లంచం డిమాండ్ చేశాడు. రూ.6వేలు ఇస్తా అని ఒప్పుకున్న నవీన్ రావు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. దీంతో రంగంలో దిగిన ఏసీబీ అధికారులు తహసిల్దార్ కార్యాలయంలో శనివారం ఏసీబీ డిఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో బాధితుల నుండి రూ.6 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు డిప్యూటీ తహసిల్దార్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సమగ్ర విచారణ అనంతరం అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసీబీ డిఎస్పి రమణమూర్తి తెలిపారు.ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ లు పున్నం చందర్, కృష్ణ కుమార్,హెడ్ కానిస్టేబుల్ లు వేణుగోపాల్, శ్రీకాంత్, హోంగార్డులు అశోక్, తిరుమలేశ్ లు ఉన్నారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం



**హనుమకొండ జిల్లా డిసెంబర్ 28(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు హనుమకొండ జేఎన్ఎస్ లో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య శనివారం తిలకించారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ లో భాగంగా నిర్వహించిన పోటీలో హ్యాండ్ బాల్ ఆటను మేయర్, ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు క్రీడాకారులతో కలిసి ఆడారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వివిధ క్రీడాంశాలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను మేయర్, ఎమ్మెల్యేలు, కలెక్టర్ పరిచయం చేసుకున్నారు. క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా యువజన, స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్, ఇతర అధికారులు, కోచ్ లు, వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాజి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి



**జమ్మికుంట, డిసెంబర్ 28( మన వార్త ప్రతినిధి):** మాజి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృత్తి పట్ల సంతాపం వ్యక్తం చేసిన నాయకులు. మాజి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ సంతాప దినోత్సవాలలో భాగంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అదేశాల మేరకు జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న అధ్వర్యంలో పార్టి శ్రేణులు సీనియర్ నాయకులు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బారత దేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతిపట్ల సంతాప వ్యక్తం చేసి, మౌనం పాటించారు. అనంతరం ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణం చెందడం బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణల రూప కర్త అని అన్నారు. దేశం ఆర్థికంగా సంక్షోభంలో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు తీసుకుని వచ్చిన మహా నాయకుడని అన్నారు. దేశానికి 2004 నుండి 2014 వరకు పది సంవత్సారాలు ప్రధాన మంత్రిగా మచ్చలేని నాయకుడుగా ప్రజాసేవ చేసిన ఘనత అతనికే దక్కుతుందని అన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో సమాచార హక్కు చట్టం, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టినటువంటి గొప్ప వ్యక్తి అని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ లో ఆయన పాత్ర ఎంతో ఉందని అన్నారు. ఆయన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, ఆర్ బీ ఐ గవర్నర్ గా, అధ్యాపకుడి గా, ఆర్థిక సలహాదారునిగా ఆయన సేవలు దేశానికి మార్గదర్శకాలని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అకాల మరణం దేశానికి తీరని లోటు అని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కసుబోజుల వెంకన్న, ఎం డి సలీం, ఎగ్గని శ్రీనివాస్, ఎం డి సలీం పాషా,వాసాల రామస్వామి, బండి మల్లేష్,చిన్నింటి నాగేంద్ర, ఎండి .ఇమ్రాన్, పోతుల శ్రీనివాస్, గొట్టే ప్రభుదాస్, చిలువేరు రాజమౌళి, గుర్రపు ప్రవీణ్, చంద్రగిరి శ్రీనివాస్, పైడిపల్లి అయోధ్య,అయిలాపురం రవి , గుర్రపు సంపత్ రెడ్డి,మొలుగూరి సమ్మయ్య, గద్దం రమేష్,ద్యారంగుల నర్సయ్య,మిడిదొడ్డి శంకర్ ఎండి. ఈసూఫ్,కటుకోజ్వల శ్రీనివాస్,ఎండి. రియాజ్,పుల్లూరి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## పీ యూ అధ్యాపకుడు జ్ఞానేశ్వర్ కు డాక్టరేట్

**-వీపనగండ్ల మండలంలో వికసించిన విద్యా కుసుమం..**

**-జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని నిలబడిన వైనం, ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఆదర్శం...**



**మహబూబ్ నగర్ . డిసెంబర్ 28. (మన వార్త ప్రతినిధి ) :** పాలమూరు యూనివర్సిటీలో రసాయన శాస్త్ర విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్న జ్ఞానేశ్వర్ ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ పార్థసారథి పర్యవేక్షణలో లిసింతసిస్ ఆఫ్ న్యూ ఆర్గానిక్ ఛార్జ్ ట్రాన్స్ఫర్ కంప్లెక్స్ (నూతన కర్బన ఛార్జ్ ట్రాన్స్ఫర్ కాంప్లెక్స్ ల సంశ్లేషణ) అనే అంశం పై పీహెచ్డీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వీసీ ఆచార్య శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా తయారు చేసిన కర్బన ఛార్జ్ సమ్మేళనాలు వైద్య రంగంలో ముఖ్య భూమిక వహిస్తాయని, జీవ కణంలోని జన్యు పదార్థాల అనుసంధానం కోసం ఉపయోగపడతాయని, ఈ సమ్మేళనాలకు కాన్సర్ నిరోధక శక్తి ఉంటుందని, మెటీరియల్ సైన్స్ లో అద్భుత వాహకాలుగా పని చేస్తాయని,యూనివర్సిటీలో పరిశోధనలకు పెద్ద పీటలు వేస్తున్నామని,గ్రామీణ ప్రాంత విద్యార్థులను కూడా పరిశోధనల వైపు మళ్లించాలని అన్నారు. రిజిస్ట్రార్ చెన్నప్ప డాక్టర్ జ్ఞానేశ్వర్ ని అభినందిస్తూ నూతన ఆవిష్కరణలు మానవాళి మనుగడకు ఉపయోగపడతాయని అన్నారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో గురుకుల పరీక్షల్లో అర్హత సాధించి ఐదవ తరగతి నుంచి 12వ తరగతి వరకు గురుకుల పాఠశాల, లింగాల లో చదివారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సిల్వర్ జూబ్లీ డిగ్రీ కాలేజ్ కర్నూల్ లో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం హోం ట్యూషన్స్ చెబుతూ పీజీ అర్హత పరీక్షకు ప్రిపేర్ అయి ఉస్మానియా యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో పీజీ పూర్తి చేసి, ఏకంగా యూనివర్సిటీ టాపర్ గా నిలిచారు. పీజీ టాపర్ గా రావడం తో ఉస్మానియా యూనివర్సిటీ గోల్డ్ మెడల్ తో సత్కరించింది. ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్డి పూర్తి చేశారు. అంతర్జాతీయ కాన్ఫరెన్స్ లో బెస్ట్ పోస్టర్ అవార్డు సాధించి, నగదు బహుమతి పొందారు. ఈయన చేసిన పరిశోధనా పత్రాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. అదనపు బాధ్యతలు జాతీయ సేవ పథకం ప్రోగ్రాం అధికారిగా, పీజీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ గా కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి డాక్టర్ మధుసూదన్ రెడ్డి , ప్రిన్సిపల్ డాక్టర్ చంద్ర కిరణ్ ,ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డా ప్రవీణ ,అధ్యాపకులు డాక్టర్ అర్జున్ కుమార్ , డాక్టర్ రవి కుమార్ , డా పర్వతాలు, సుదర్శన్ రెడ్డి , డాక్టర్ రాజశేఖర్ , రాంమోహన్ , డా సిద్దరామ గౌడ్ ,స్వాతి , మాధురి మోహన్గారు , కల్పన , ఉమ్మడి పాలమూరు జిల్లా లోని మిత్రులు, అధ్యాపకులు తదితరులు జ్ఞానేశ్వర్ ని అభినందించారు.

## మైనర్ డ్రైవింగ్ చేస్తూ వ్యక్తి మరణానికి కారణం అయిన మైనర్ బాలుడిని జువెనైల్ హోమ్ కు తరలింపు

**-మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై,వాహన యజమానులపై క్రిమినల్ కేసులు...**

**ఇల్లంతకుంట డిసెంబర్: 28 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో 18-12-2024 రోజున రెండు ద్విచక్ర వాహనలు ఢీకొనడంతో కంటే రాములు,వయసు ( 72 )అనే వ్యక్తి మరణించగా కంటే నర్సయ్య రెడ్డి ఫిర్యాదు మేరకు మైనర్ కు ద్విచక్ర వాహనం ఇచ్చిన మైనర్ వ్యక్తి తల్లి పై కేసు నమోదు చేసి గతంలో రిమాండ్ కి తరలించడం జరిగిందని,28-12-2024 రోజున మైనర్ బాలుడిని జిల్లా ప్రొబేషనరీ అధికారి మరియు జువెనైల్ బోర్డు ముందు ప్రవేశ పెట్టగా జువెనైల్ బోర్డు ఛైర్మన్ ఆదేశాలతో మైనర్ బాలుడిని జువెనైల్ హోమ్ కు తరలించడం జరిగిందని చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జిల్లాలో మైనర్ డ్రైవింగ్ పై తరచు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందని,మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై,వాహన యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## నిర్మాణంలో ఉన్న బస్టాండ్ ను పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని అదేశించిన మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి



**గజ్వేల్ డిసెంబర్ 28(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న బస్ స్టాండ్ పనులను పరిశీలించిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఛైర్మన్. రాజమౌళి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ లో బస్టాండ్ పనులు కొనసాగుతున్నాయని, త్వరితగతిన బస్టాండ్ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ బాలకృష్ణ కీ ఆదేశించడం జరిగింది. పూర్తవుతే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, ఇతర గ్రామాల నుండి గజ్వేల్ కీ విద్య బ్యాసం కోసం వస్తున్న విద్యార్థిని విద్యార్థులకు అలాగే ప్రజలకు ఇబ్బంది కలగకుండా వెంటనే బస్టాండ్ పనులను పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ కీ కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఆర్.ఎం.పి డాక్టర్ నిర్లక్ష్యం ఒక మహిళ మృతి



**గంభీరావుపేట డిసెంబర్ 28 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండలంలోని సముద్రా లింగాపూర్ గ్రామం కు సంబంధించిన, ,తుర్క కాశి పల్లి గ్రామంలో, ఆర్ఎంపి డాక్టర్ నిర్లక్ష్యం వలన, మహిళ, మృతి చెందింది. పోలీసుల వివరాలు ప్రకారం ఫిర్యాది అయిన మహమ్మద్ అజీమ్, తండ్రి కరీం, వయసు 32 సంవత్సరాలు, కులం తుర్క కాసి, గ్రామం తుర్క కాసి కాలనీ, సముద్ర లింగాపూర్ అనునతడు పోలీస్ స్టేషన్కు వచ్చి ఇచ్చిన దరఖాస్తు ఏమనగా తన భార్య మహమ్మద్ ఖాసింబి, వయసు 30 సంవత్సరాలు అనునామెకు గురువారం రోజున జ్వరం రాగా ఫిర్యాది తన భార్యను తీసుకొని తిమ్మాపూర్ గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్ అయిన జజ్జరి దేవేందర్ వద్దకు సాయంత్రం నాలుగున్నర గంటలకు తీసుకుని వెళ్లగా దేవేందర్ పిర్యాది భార్యను పరిశీలించి తుటికి ఇరువైపులా ఇంజక్షన్లు ఇచ్చి మందులు రాసి పంపగా, మరునాడు జ్వరం తగ్గకపోయేసరికి మళ్ళీ తేదీ శుక్రవారం రోజున సాయంత్రం ఐదు గంటలకు ఫిర్యాది తన భార్యను దేవేందర్ వద్దకు తీసుకొని వెళ్లగా పరిశీలించి ఫిర్యాది భార్యకు మొదటి చిన్న సైజు గ్లూకోజ్ ఎడమ చేయికి పెట్టి దానిలో ఇంజక్షన్ వేసి పూర్తిగా ఎక్కించిన తరువాత మరలా పెద్ద సైజు గ్లూకోజ్ పెట్టి దానిలో ఇంజక్షన్ వేసి ఎక్కిస్తూ ఉండగా ఒక్కసారి చలి ఎక్కువ అయి గ్లూకోజ్ పెట్టిన ఎడమ చేయికి మంట వచ్చి స్పృహ కోల్పోగా వెంటనే ఫిర్యాది బంధువులు ఎల్లారెడ్డిపేట లోని అశ్విని, హాస్పిటల్ కి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ శనివారంరోజున రాత్రి 00:42 గంటలకు మరణించినదని డాక్టర్లు తెలిపినారు. ఫిర్యాది భార్య జ్వరంతో బాధపడుతున్న విషయం తెలిసి కూడా ఇంజక్షన్ వేస్తే ప్రాణం పోతుందని తెలిసికూడా జజ్జరి దేవేందర్, స్వతహాగా ఇంజక్షన్ మరియు గ్లూకోజ్ పెట్టే అర్హత లేకున్నా గ్లూకోజ్ ద్వారా ఇంజక్షన్ ఇచ్చి ఫిర్యాది భార్య మరణానికి కారణం అయినాడని దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన అయినదని ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ తెలిపినారు.

# బండి సంజయ్ కి వినతి పత్రం..



**గంభీరావుపేట డిసెంబర్ 28 మన వార్త ప్రతినిధి**
కరీంనగర్ లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ , కలిసి రాజేశ్వర్ రావు కాలనీ లో గల సీతారామాంజనేయ, దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి నిదులు, మంజూరు గురించి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇట్టి విషయం పై సానుకూలంగా స్పందించి, దీనితో పాటు హైమాస్ లైట్ లు, కూడా త్వరలోనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.వినతి పత్రం అందించినవారు బి జె పి మండల ఉపాధ్యక్షులు దుంపటి యెలెందర్, ఒడ్డెర సంఘం మండల అధ్యక్షులు పిట్ల బాబు,మాజీ ఎం పి టి సి ఉమ్మారెడ్డి శంకర్ రెడ్డి,, బి ఆర్ ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు అల్లెపు బాబు, నాబార్డ్ కమిటీ సభ్యులు పల్లపు రాములు అందజేశారు.

## ఆర్యవైశ్య మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**గజ్వేల్ డిసెంబర్ 28(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని కిరాణా అసోసియేషన్ కార్యాలయంలో శనివారం ఆర్యవైశ్య మహాసభ సమావేశం గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి, ఆర్యవైశ్య మహాసభ బాధ్యులకు నియామక పత్రాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, గంప శ్రీనివాస్, అయిత రత్నాకర్, కాసం నవీన్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ ఆర్యవైశ్యులకు అండగా ఉ ఒంటుందని, ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి మన హక్కుల సాధన కోసం పోరాడాలని, నూతనంగా నియామకమైన ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో, ఆర్యవైశ్య మహాసభ యూత్ విభాగం, మహిళా విభాగం, ఆర్యవైశ్య నాయకులు సిద్ధి బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, మరుమాముల ఓంకార్, అయిత సత్యనారాయణ, జగ్గయ్య గారి శేఖర్, గంగిశెట్టి నాగమణి వెంకటేశం, కాశీనాథ్, ఉమేష్, జిల్లా నాయకులు మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డ్ గ్రహీత దుర్గం నాగేష్ కు ఘన సన్మానం



**వాజేడు డిసెంబర్ 28 మనవార్త**
వాజేడు మండలంలోని మండపాక గ్రామంలో జాతీయ దళిత సాహిత్య అకాడమీ ఢిల్లీ వారి భగవాన్ బుద్ధ అవార్డ్ గ్రహీత సమాతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నాగేష్ ను వాజేడు మండల నేతకాని సామజిక వర్గ ప్రజలు సన్మానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా పలు పార్టీల నాయకులు,అంభేత్కరిస్ట్ లు,సామాజిక సంఘాల నాయకులు మండపాక గ్రామ ప్రజలు హాజరై మార్షల్ దుర్గం నాగేష్ ని శాలువాతో సన్మానించి గౌరవించడం జరిగింది.ఈ సంధర్భంగా సన్మాన సమావేశానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ దుర్గం నాగేష్ అంభేత్కర్ వాదం,సామాజిక పరిర్తన,సమాజ సేవా కార్యక్రమాలకు చేసిన సేవను గుర్తుచేసుకుంటూ ఆయన కు దక్కిన సరైన గౌరవంగా భావించారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్,నియోజక వర్గ అద్యక్షులు కొండా చరణ్,ఉపాద్యక్షుడు కుమ్మరి రాంబాబు,కార్యదర్సి సువ్వా వెంకటేష్, ధర్మ సమాజ్ పార్టీ ఏటూర్ నాగారం మండల అధ్యక్షులు శేఖర్, ఎం జె ఎస్ జిల్లా నాయకులు సాంబశివరావు, జనగం కేశవరావు, కుమ్మరి షణ్ముఖరావు, జనగం ప్రసాద్, కావిరి విజయ్ బాబు, కావిరి చందర్ రావు తదితర కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా మార్యాల భద్రయ్య



**గజ్వేల్ డిసెంబర్ 28(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా గజ్వేల్ కి చెందిన ఆర్యవైశ్య సీనియర్ నాయకుడు మల్యాల భద్రయ్య నియామకమయ్యారు, శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని కిరాణా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్యవైశ్య మహాసభ ఆత్మీయ సమావేశం లో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, గంప శ్రీనివాస్, అయిత రత్నాకర్, కాసం నవీన్ చేతుల మీదుగా మల్యాల భద్రయ్యకు నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ నామీద నమ్మకంతో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు సిద్ధి బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, మరుమాముల ఓంకార్, అయిత సత్యనారాయణ, జగ్గయ్య గారి శేఖర్, గంగిశెట్టి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత



**హానన్ వర్తి, డిసెంబర్ 29(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** హసన్ పర్తి మండలంలోని 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ వినియోగదారులకు 29 ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏడీ అశోక్ తెలిపారు. విద్యుత్ పనుల కారణం గా విద్యుత్తు నిలిపి వేయడం జరుగుతుంది కావున వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏడీఇ అశోక్ తెలిపారు.

# నర్మాల గ్రామంలో సహాయనిధి చెక్కు పంపిణీ



**గంభీరావుపేట డిసెంబర్ 28 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట (మం)నర్మాల గ్రామ శాఖ ఓరుగంటి నర్సింలు అధ్వర్యంలో గ్రామానికి చెందిన బత్తిని నవిత గొవర్ధన్ సిఎం సహాయ నిదులద్వార లబ్ధిదారులకు 24,000/- వేల రుపాయల చెక్కును అందించడం జరిగింది, నిరుపేదలు ఆర్థిక భాలోపెతానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి సిరిసిల్లా నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి కి మరియు మండల అధ్యక్షులు యండి హమీద్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో నర్సింలు తొ పాటు జిల్లా నాయకులు తిరుపతి గౌడ్ రాజభోయన నాగయ్య పుల్లురి రాజశేఖర్ నర్సింలు నరేష్ మరియు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటు




**-సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది..**
**కమలాపూర్ డిసెంబర్ 28 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**
కమలాపూర్ మండల పరిధిలో గూడూరు గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా ఆడపిల్లల భవిష్యత్తుకు ఇబ్బంది కలిగించే పరిస్థితి ఏమిటి అనే అంశం మీద డ్రాయింగ్ కాంపిటీషన్ ఎస్సే రైటింగ్ స్పీచ్ కాంపిటీషన్స్ పెట్టడం జరిగింది అదేవిధంగా సఖి వన్ స్టాప్ సెంటర్ అందించే సేవల గురించి చైల్డ్ రైట్స్ గురించి లీగల్ కౌన్సిలర్ వివరించడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షతగా జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఇన్చార్జ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు ముఖ్యంగా విద్యా మరియు సమాజంపట్ల అవగాహనా క్రమశిక్షణ అవసరమని చెప్పారు క్రమశిక్షణతో ఉంటే సమస్యలు అనేవి తగ్గిపోతాయి అని అన్నారు ఈ కార్యక్రమానికి సర్వోదయ సిసి భోగి శ్రీలత, సఖి లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి,భారతి గారు పాఠశాల ఉపాధ్యాయులు పి జయ సంధ్యారాణి, లలిత,శ్రీరామచంద్ర,సిద్ధార్థ,పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కనుల పండుగగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం



**-భక్తి భజనలతో హోరెత్తిన శరణు ఘోష...**
**-అయ్యప్పకు అభిషేకాలు...**
**-ఆకట్టుకున్న అరట్టూ...**
**కమలాపూర్ డిసెంబర్ 28 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**
మండల పూజ కార్యక్రమాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని పంగిడిపల్లి గ్రామంలో స్వయంభు మనీశ్వర అయ్యప్ప స్వామి క్షేత్రంలో విశేష అభిషేకములతో దివ్య పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగింది. ఉదయం అరటు ఉత్సవం నిర్వహించి స్థానిక చెరువులో స్వామికి అభిషేకాలు నిర్వహించి పూజలు చేపట్టారు. అయ్యప్ప మాలదారులు నృత్యాలు చేసి రంగుల పులుముకున్నారు. రాత్రి ఆలయంలో నిర్వహించిన పడిపూజ మహోత్సవానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై తిలకించారు. భక్తి భజనలు శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.ఈ పూజా కార్యక్రమంలో మోకిడే రాజేశ్వరరావు కుటుంబ సభ్యులు,ఆలయ శాశ్వత ధాత హైదరాబాద్ వాస్తవ్యులు గుప్త ప్రభాకరరావు దంపతులు, పంగిడిపల్లి అయ్యప్ప స్వాముల సమక్షంలో గురువు ఇందుర్తి జానకి రామారావు, ఆలయ అర్చకులు సురేందర్ రావు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సేవరత్న పురస్కార అవార్డు అందుకున్న

# సాధన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఓదెల నరేష



**వేములవాడ డిసెంబర్ 28 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
శనివారం రోజున హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల సాధన సమితి తరపున వివిధ రంగాల్లో సేవలు చేసి ప్రతిభ కనబరిచిన వికలాంగుడు ఓదెల నరేష్ కు అవార్డు అంద చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్, దీప్తి, గీతాంజలి సుమిత్ర ఆనంద్ డాక్టర్ వినయ్ భా స్కర్ సుధారాణి రత్న ప్రభ వేణు లక్ష్మీ శ్రీ కవిత విజయలక్ష్మి శివ తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజాలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రజా ప్రభుత్వం లక్ష్యం



**డిసెంబర్ 28 మనవార్త ప్రతినిధి** ఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీ.ఎం.ఆర్.ఆఫ్ బాధిత కుటుంబానికి అందజేత రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంవెల్జాల్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు బురమోని తిరుపతయ్య యాదవ్ మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవడం జరిగింది ముఖ్యమంత్రి సహాయనిధి కోసం హాస్పిటల్ బిల్స్ స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారికి ఇవ్వడంతో వారి సహకారంతో మంజూరైన 60 వేల రూపాయలు సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కును వారి కుటుంబ సభ్యులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేయడం జరిగింది.కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి మాజీ ఎంపీటీసీ ఎం అంబాజీ మాజీ ఉపసర్పంచ్ లు ఎం.ఏ. అజీజ్, బి నర్సింలు , సీనియర్ నాయకులు ఏ వెంకట్ రెడ్డి ,టి కృష్ణయ్య గౌడ్, ఏం అశోక్ , సి .వెంకటరమణారెడ్డి,మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, యువ నాయకులు వి. రాజు, పులిజాల విష్ణు, చింతకాయల లక్ష్మణ్, కటికల చెన్నయ్య, కే జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల గృహ నిర్మాణాలకు షీకు సిమెంట్ అందించిన ఉప్పల వెంకటేష్



**డిసెంబర్ 27 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సంగాయిపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన అంతరం చెన్నయ్యఇంటి స్లాబ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ నుండి పబ్బ సంపత్ కుమార్ ద్వారా స్టీల్,సిమెంట్ ఇప్పించి స్లాబ్ వేయించడం జరిగింది.నిరుపేద కుటుంబానికి చెందిన అంతరం చెన్నయ్య కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులుతిరుపతయ్య,సంపత్ కుమార్,చెన్నయ్య,వెంకటేష్ మిత్ర మండలి బృందం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది డిమాండ్లు పరిష్కరించాలి

**డిసెంబర్ 28 మన వార్త ప్రతినిధి** రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నరసింహ్మా రెడ్డి.కర్తాల్ మండల కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవడమే లక్ష్యంగా , అమలుకు సాధ్యం కానీ అనేక హామీలతో ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ ప్రజానీకాన్ని, ఉద్యోగస్తులను మోసం చేసిందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నరసింహ్మా రెడ్డిఅన్నారు.కడ్తాల్ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక ఉపాధి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల నిరసన సమ్మెకు మద్దతు తెలిపి, గ్రామపంచాయతీ సిబ్బంది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది డిమాండ్ చేస్తున్న 18,500/- కనీస వేతనము ఇస్తూ పర్మినెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సిబ్బంది ప్రతి ఒక్కరికి 5,00,000/- రూపాయల వైద్య భీమా కల్పించాలని, ప్రతినెల సరైన సమయంలో జీతాలు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ లోపించిందని, ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందితో చర్చలు జరిపి వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించి గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మంగళ్ పల్లి నరసింహ, బీఆర్ఎస్ యూత్ వింగ్ పట్టణ అధ్యక్షుడు కొ ప్పు కృష్ణ, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు మాధవులు, మాజీ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు క్యామ వెంకటేష్, రాయికంటి సురేష్, సిద్ది గారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ కి వినతి పత్రం



**ఇల్లంతకుంట డిసెంబర్ 28 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని భారతీయ జనతా పార్టీ నర్సక్క పేట బూత్ అధ్యక్షులు దూది సుదీర్ రెడ్డి,నర్సక్క పేట గ్రామంలోని ప్రజల త్రాగునీటి కొరకు వాటర్ ప్లాంట్ మరియు వ్యవసాయ భూములకు వెళ్లే రోడ్ల మరమ్మత్తుల గురించి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కి వినతి పత్రం అందజేసినారు.దానికి ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లా రామ్ రెడ్డి,దూది శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయండి..

**–మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్...**



**జమ్మికుంట, డిసెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశలా మేరకు శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 26, 28, 29 వార్డులలో కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ పర్యటి సర్వే చేశారు. వార్డు అధికారులు సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. వార్డు ఆఫీసర్లు విధిగా ప్రతి ఇంటికి వెళ్లి సర్వే పనులు అన్ లైన్ లో పూర్తి చేయాలన్నారు. సర్వేను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి తో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిరుపేద వికలాంగుడి గుర్తించి ఏదైనా చిన్నపాటి ఉద్యోగం కల్పించాలి

**–సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవస్థానం ముందు అరటిపండ్ల పంపిణీ చేసిన నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్....**



**వేములవాడ డిసెంబర్ 28 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ ఎక్కడపడితే అక్కడ అనేక రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నారు శనివారం రోజున కూడా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ముందు మతిస్థిమితం లేని వాళ్లకు అరటి పండ్ల పంపిణీ చేశారు. ఇలా పంపిణీ తెలంగాణలో దాదాపు అన్ని దేవస్థానాలలో అరటిపండ్ల పంపిణీ చేశారు.వికలాంగుడిని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని వికలాంగుడు నరేష్ కోరుతున్నాడు. డిగ్రీ వరకు చదువుకున్న గాని ఇంతవరకు ఎటువంటి ఉద్యోగం రాలేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులను గుర్తించి ఏదైనా చిన్నపాటి ఉద్యోగం కల్పించాలని ఈ మహంకాళి టెంపుల్ ముందు దైవ సాక్షిగా ప్రమాణం చేశారు. నరేష్.

## టి బి వ్యాధి పై అవగాహన..



**జమ్మికుంట, డిసెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**
టి బి నిక్షయ్ శివిర్ కాంపెయిన్ లో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట మరియు మోత్కులగూడెం కాలనీలో టి బి వ్యాధి పై ప్రజలకు ఆరోగ్య అవగాహన సదస్సును డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యారాణి మరియు హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి టి బి వ్యాధి లక్షణాలు,వ్యాధి వ్యాపించు విధానం మరియు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా వివరించి, అవగాహన కల్పించినారు. ప్రజలకు టి బి వ్యాధి పట్ల అవగహన అవసరమని, టి బి వ్యాధి ప్రాణాంతకం కాదని, అలాగని అశ్రద్ధ చేయరాదని ప్రజలకు సూచించారు. రెండు వారాలకు మించి ఎడతెరపిలేని దగ్గు,దగ్గులో తెమడ పడటం, బరువు తగ్గటం, ఆకలి మందగించడం,రాత్రి పూట చెమటలతో జ్వరం రావటం, అలసట,ఆయాసం వంటి లక్షణాలు ఉంటే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి వైద్యుల సలహా తీసుకొని,ప్రభుత్వ ఆసుపత్రి లో తెమడ పరీక్ష మరియు ఎక్స్ రే పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. టి బి వ్యాధి అంటువ్యాధి అని, ఇది ఒకరినుండి మరొకరికి గాలి ద్వారా మరియు తుంపర్ల ద్వారా వ్యాపిస్తుంది అని అన్నారు. టి బి వ్యాధికి పేద ధనిక, చిన్న పెద్ద తారతమ్యం తేడా లేకుండా అందరికి వ్యాపిస్తుంది అన్నారు,షుగర్ వ్యాధిగ్రస్తులు, మిల్లులలో పనిచేసే కార్మికులు, పొగాకు చుట్ట బీడీ తాగే వారు మరియు 60 సంవత్సరాల పై బడినవారు అందరూ మరియు ఇటుక బట్టి లలో పనిచేసే కార్మికులు, కరోనా వచ్చిన వారందరూ తప్పకుండా టి బి పరీక్షలు చేహించుకోవాలని ప్రజలకు సూచించారు. టి బి వ్యాధి ఎక్కువగా పోషకహారం లోపం ఉన్న వారికి వస్తుందని, దీనిని అశ్రద్ధ చేయవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. టి బి వ్యాధి నిర్ధారణ ఐతే, వారికి ఉచితం గా ప్రభుత్వం వారు మూడు నుండి ఆరు నెలల వరకు మందులు పంపిణీ చేస్తుందని, మంచి పోషకహారం తీసుకోవడంకోరకు వ్యాధి గ్రాస్తునికి ప్రభుత్వం వారు నెలకి రూ 1000 చొప్పున వారి బ్యాంకు ఖాతాలో మందులు వాడినన్ని నెలలకు జామచేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి ల్యాబ్ సూపర్వైజర్ చదువు కిరణ్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ తిరుపతి, ఏఎన్ఎం సరళ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆశా కార్యకర్తలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..




**జమ్మికుంట, డిసెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**
ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యక్షులు శౌర్యతేజ స్వాతంత్రం ప్రజాస్వామ్య సోషలిజం జెండా ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా గజ్జెల శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970లో ఏర్పడి అనేక విద్య రంగ సమస్యల పైన అలుపెరుగని పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐ ది అని గుర్తు చేశారు. ఈ 55వ ఆవిర్భ దినోత్సవ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనము అములు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్లో ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు ఎస్ఎఫ్ఐ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ నిరంతరం విద్యారంగ సమస్యల పైన పోరాటంకు సన్నద్ధమవుతామని సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి చరణ్, చరణ్ తరుణ్, వంశి, మహేష్, వినయ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## అనతికాలంలోనే 50 మిలియన్ల వీక్షణలను పొందిన పాట ఇదే




హీరోవిక్టరీవెంకటేష్ మరో కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకి రానున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలోని 'గోదారి గట్టు మీద రామచిలకవే' అనే పాట ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్ అవుతుంది.ఈ పాట యూట్యూబ్‌లో అనతికాలంలోనే 50 మిలియన్ల వీక్షణలను పొందింది. అలాగే గోదారి గట్టు పాట ఇప్పుడు రీల్స్ చేసే వ్యక్తులకు ఇష్టమైనదిగా మారింది. ఏదైనా సినిమాపై హైప్ క్రియేట్ చేయడానికి ఒక్క పాట చాలు అని వింటూనే ఉంటాం. ప్రస్తుతం సంక్రాంతికి వస్తున్నాంలోని 'గోదారి గట్టు' పాటతో అది మరోసారి రుజువైంది. ఇక ఈ పాటలో ప్రేమలో పడిపోయిన వారందరూ సినిమా కూడా హిట్ కొడుతుందని నమ్ముతున్నారు. ఇక ఈ సినిమాలో హీరోవెంకటేష్ ఒక మాజీ పోలీస్ ఆఫీసర్ గా కనిపించనున్నారు. అయితే ఈ సినిమాలో వెంకటేష్ భార్యగా ఐశ్వర్య రాజేష్, మాజీ ప్రియురాలిగా మీనాక్షి చౌదరి కనిపించనున్నట్లు సమాచారం.ఇదిలా ఉండగా.. 'సంక్రాంతికి వస్తున్నాం' 2025లో సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 14న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది.ఈ సినిమాలో హీరోయిన్లు గా మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ నటిస్తున్నారు. ఈ సినిమాకు డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మించారు.ఇప్పటికే ప్రమోషన్ లో భాగంగా ఇప్పటికే రెండు పాటలు విడుదలయ్యాయి. రెండిటికీ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాకు భీమ్స్ మంచి మ్యూజిక్ ఇచ్చినట్టు స్పష్టమవుతుంది. 18 ఏళ్ల తర్వాత విక్టరీవెంకటేష్, రమణ గోగుల కాంబో మళ్లీ వస్తోంది. బ్లాక్‌బస్టర్ లక్ష్మి కోసం వెంకటేష్‌తో కలిసి పని చేసిన రమణ గోగుల 'సంక్రాంతికి వస్తున్నాం' ఫస్ట్ సింగిల్‌కి తన వాయిస్ ని అందించారు. అయితే వెంకీ మామ హీరోగా తెరకెక్కనున్న ఈ సినిమా స్టోరీ లైన్ కూడా ఇటీవల లీక్ అయింది.